ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026వ సంవత్సరపు పద్మ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రదానం చేస్తారు.

2. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని ఎదుర్కోవడంలో భారత్, అమెరికాలు నిబద్ధతతో ఉన్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చెప్పారు.

3. కర్ణాటక, ఉత్తర కన్నడ జిల్లాలోని తట్టి హక్కలు నదిలో నిన్న జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై - ఢిల్లీ క్యాపిటల్స్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది.

------------------------------

**PREZ - PADMA AWARDS**

2026వ సంవత్సరపు పద్మ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రదానం చేస్తారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారు. 2026 సంవత్సరానికి గానూ ఐదు పద్మవిభూషణ్, 13 పద్మభూషణ్, 113 పద్మశ్రీ అవార్డులతో కలిపి మొత్తం 131 పద్మ అవార్డులను ప్రదానం చేస్తారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను ప్రకటిస్తారు.

కళలు, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, వాణిజ్యం, పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు, సివిల్ సర్వీస్ వంటి వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఈ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాలను అందజేస్తారు. అసాధారణ, విశిష్ట సేవలకు 'పద్మవిభూషణ్', ఉన్నత శ్రేణి విశిష్ట సేవలకు 'పద్మభూషణ్', ఏ రంగంలోనైనా విశిష్ట సేవలు అందించినందుకు 'పద్మశ్రీ' అవార్డులను బహూకరిస్తారు.

**NSD**

---------------------------------

**EAM-US INDEPENDENCE**

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని ఎదుర్కోవడంలో భారత్, అమెరికాలు నిబద్ధతతో ఉన్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సదస్సులో ఆయన ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించేంది లేదని, ఇరు దేశాల మధ్య ఉగ్రవాద నిరోధక సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నష్టాల నుంచి రక్షించడం, ప్రపంచానికి మరిన్ని మెరుగైన ప్రత్యామ్నాయాలను అందించడంలో ఇరు దేశాలకు సమాన ఆసక్తులు ఉన్నాయని ఆయన చెప్పారు. అనేక అంశాల్లో ఉన్న పరస్పర అవగాహన వల్ల ఇరు దేశాలు పలు రంగాలలో సమర్థవంతమైన వ్యూహాత్మక భాగస్వాములుగా ఎదిగాయని విదేశాంగ మంత్రి చెప్పారు.

**BYTE- S JAISHANKAR**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటన - ప్రస్తుత కాలంలో భారత్-అమెరికా సంబంధాల ప్రాముఖ్యతను చాటుతోంది.

**NSD**

---------------------------------

**TRUMP - PM MODI**

నిన్న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెరికా 250 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తన

ప్రాణస్నేహితుడిగా అభివర్ణించారు. మోదీకి తాను "పెద్ద అభిమానిని" అన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.
అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాలుగు రోజుల భారత పర్యటనలో ఉన్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూబియో శనివారం ప్రధానమంత్రి మోదీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత నిన్న ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

**NSD**

---------------------------------

**FALTA RESULT**

పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఫాల్తా అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి దేబాంగ్షు పాండా లక్షా 9 వేల ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. పాండా తన సమీప సీపీఐ(ఎం) అభ్యర్థి శంభు నాథ్ కుర్మిపై విజయం సాధించారు. ఈ విజయంతో తృణమూల్ కాంగ్రెస్ అజేయ కోటగా ఉన్న ఫాల్తా స్థానాన్ని బీజేపీ తన వశం చేసుకుంది. ఈ ఎన్నికల్లో టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ ఏకంగా నాలుగో స్థానానికి పడిపోయారు.

పాల్తా అసెంబ్లీ రీపోలింగ్‌లో రికార్డు స్థాయి మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి దేబాంగ్షు పాండాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఈ విజయం పశ్చిమ బెంగాల్ ప్రజలకు బీజేపీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కన్నారు.

**NSD**

---------------------------------

**KARNATAKA-DROWNING**

కర్ణాటక, ఉత్తర కన్నడ జిల్లాలోని తట్టె హక్కలు నదిలో నిన్న జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించారు. నదిలో నత్తగుల్లలు సేకరిస్తున్న సమయంలో, నీటి ప్రవాహం ఉధృతంగా రావడంతో వారంతా కొట్టుకుపోయారు.
రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఆ సమయంలో శిరాలి గ్రామానికి చెందిన సుమారు 14 మంది నత్తగుల్లల సేకరణ కోసం నదిలోకి దిగారు. ప్రవాహ ఉధృతికి కొందరు కొట్టుకుపోతుండగా, వారిని రక్షించేందుకు మిగిలిన వారు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఈ విషాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ముగ్గురిని రక్షించగా, గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.
ఈ ఘోర ప్రమాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన గాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

**PREZ-VP-PM-KARNATAKA INCIDENT**

ఈ నది ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.
ఈ ప్రమాదంలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారనే వార్త తనను ఎంతో కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.
ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని లోటును తట్టుకునే శక్తినీ, ధైర్యాన్నీ భగవంతుడు ఆయా కుటుంబాలకు ప్రసాదించాలని, అలాగే గల్లంతైన వారు సురక్షితంగా దొరకాలని ఆయన ప్రార్థించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ప్రమాదంలో తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని మోదీ ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

**NSD**

---------------------------------

**SHAH - TRIBALS UCC**

ఉమ్మడి పౌర స్మృతి పరిధి నుండి అన్ని గిరిజన సామాజిక వర్గాలను మినహాయించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలను రూపొందించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'జనజాతీయ సాంస్కృతిక సమాగమం' సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి.... గిరిజనుల హక్కులకు పూర్తి రక్షణ కల్పించామని, ఉమ్మడి పౌర స్మృతి వల్ల గిరిజనుల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని స్పష్టం చేశారు.

**BYTE-AMIT SHAH**

**NSD**

---------------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ 18.4 ఓవర్లలో కేవలం 163 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. అంతకుముందు మధ్యాహ్నం వాంఖడే స్టేడియంలో జరిగిన మరొక మ్యాచ్‌లో.. ముంబై ఇండియన్స్ పై రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

---------------------------------

**IMD-WEATHER**

మధ్య, వాయవ్య భారత్ లోని అనేక ప్రాంతాలలో తీవ్రమైన వడగాల్పులు సాధారణ జీవితాన్ని అస్తవ్యస్తం చేశాయి, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదవుతున్నాయి. పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడి గాలులు, పగటిపూట విపరీతమైన వేడి ఉండటం వల్ల, ప్రజలు మధ్యాహ్నం వేళల్లో ఇళ్లకే పరిమితం కావలసి వస్తోంది. ప్రజలు తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, మధ్యాహ్నం నుండి సాయంత్రం లోపు నేరుగా ఎండలోకి వెళ్లకూడదని, అలాగే పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య అధికారులు సూచించారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి వేడి సంబంధిత అనారోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరించారు.

**NSD**

---------------------------------

**PREZ - PADMA AWARDS**

President Droupadi Murmu will present 66 Padma awards at the first civil investiture ceremony for 2026 to be held Rashtrapati Bhavan today. During the ceremony to be attended by Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi, and Union Home Minister Amit Shah, among others, the President will confer two Padma Vibhushan, six Padma Bhushan and 58 Padma Shri awards. For the year 2026, the President has approved conferment of 131 Padma awards including five Padma Vibhushan, 13 Padma Bhushan and 113 Padma Shri awards. The remaining Padma awardees will be conferred in the second round of the ceremony to be held later. The awards are announced on the occasion of the Republic Day every year. The coveted civilian honours are given in various fields -- art, social work, public affairs, science and engineering, trade and industry, medicine, literature and education, sports, civil service, etc. Padma Vibhushan is awarded for exceptional and distinguished service, while Padma Bhushan for distinguished service of high order and Padma Shri for distinguished service in any field. Continuing with the principle of celebrating ordinary Indians making extraordinary contributions, this year's Padma awards include a wide spectrum of unsung heroes from across the length and breadth of India. Each has overcome tremendous personal hardships and tragedies to not just excel in their chosen fields, but go

further on to serve society at large. These include individuals from marginalised and Dalit communities, primitive tribes and those from remote and difficult terrains. These are people who have dedicated their entire lifetimes in service of the disabled, women, children, Dalits and tribals working to promote healthcare, education, livelihood, sanitation, sustainability, etc.

**PTI/NET/PIB/0500**

**TRUMP - PM MODI**

US President Donald Trump dialed Secretary of State Marco Rubio during an event celebrating America's 250 years of Independence at Bharat Mandapam in New Delhi yesterday. US President described Prime Minister Narendra Modi as a friend and stated that ties between the two nations had never been closer. He even called himself a "big fan" of PM Modi. Mr Trump said, India can count on him 100 per cent. US President's remarks came amid Mr Rubio's four-day visit to India. Mr Rubio met Prime Minister Modi on Saturday, followed by his meetings with External Affairs Minister S Jaishankar and National Security Advisor Ajit Doval yesterday.

**SHUKLA MP-I**

**25.05.2026**

**EAM-US INDEPENDENCE**

External Affairs Minister Dr S Jaishankar has said that India and the United States have a strong interest in combating terrorism in all its forms and manifestations. Addressing the gathering at 250th Independence Day celebration of the United States in New Delhi yesterday, Dr Jaishankar said that India and US must always be clear about zero tolerance for terrorism, and that is why their counter terrorism cooperation is so important. He said that both nations have a common interest in de-risking the global economy and providing the world with more choices. The External Affairs Minister said that many convergences make both nations effective strategic partners in multiple domains.

**BYTE- S JAISHANKAR**

Mentioning the visit of US Secretary of State and NSA Marco Rubio, Dr Jaishankar said, this visit, highlights the significance of India-US ties in contemporary times. He added that a year ago, Prime Minister Narendra Modi and US President Donald Trump set out a pathway for the further development of both nation's enduring partnership.

**BYTE- S JAISHANKAR**

**CB/AKSHIT/0346**

**SHUKLA MP-I 25.05.2026**

**SHAH - TRIBALS UCC**

Union Home Minister Amit Shah has said that the government has made special provisions to exclude all tribal communities from the ambit of the Uniform Civil Code (UCC), ensuring that their rights are fully protected. Addressing the Janjati Sanskritik Samagam in New Delhi, Mr Shah said the UCC will not infringe upon any tribal rights. Recalling the legacy of iconic tribal leader and freedom fighter Bhagwan Birsa Munda, Mr Shah said he conveyed the message that tribal communities have rightful ownership of their land and forests and that no one can occupy them. The Home Minister also said that the tribal welfare budget, which stood at 28 thousand crore rupees during the Congress-led government, has been increased to one lakh 50 thousand crore rupees under the Narendra Modi government.

**BYTE-AMIT SHAH**

**CB/AKSHIT/0411**

**SWATI EP-I 24.05.2026**

**KARNATAKA-DROWNING**

In Karnataka, eight members of a family, including seven women, drowned in the Tatte Hakkalu river in Uttara Kannada district today. The mishap occurred when they were collecting freshwater mussels and were swept away by strong currents.

Police said around 14 people from Shirali village had entered the river for mussel collection when overnight rainfall increased the water flow. As a few members were carried away by the current, others attempted to rescue them, resulting in the tragedy. Three persons were rescued, while search operations are underway for three others who are missing.

Chief Minister Siddaramaiah has announced an ex-gratia of five lakh rupees for the next of kin of each deceased.

**SUDHINDRA /BENGALURU/MAIL/2001 HRS.**

**SWATI EP-I 24.05.2026**

**PREZ-VP-PM-KARNATAKA INCIDENT**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in a drowning incident in the Uttara Kannada district of Karnataka. In a social media post, President Murmu said that the news of the loss of lives in the accident is distressing. She has prayed for the speedy recovery of the injured.

Mr Radhakrishnan has also conveyed his condolences to the bereaved families. The Vice President prayed for strength and courage for the families to endure the irreparable loss and for the safe tracing of the missing persons.

The Prime Minister extended his condolences to those who have lost their loved ones and prayed for the earliest recovery of the injured. Mr Modi has also announced an ex gratia of two lakh rupees from the Prime Minister's National Relief Fund for the next of kin of each deceased. He noted that 50 thousand rupees would be provided to those who sustained injuries in the incident. <><><>

**AKSHIT/SAUMYA/NITIKA/2003 HRS**

**SWATI EP-I 24-05-2026**
**IMD-WEATHER (WITH VC)**

Severe heatwave conditions have disrupted normal life across large parts of central and north-west India, with temperatures soaring well above seasonal averages. Several regions are experiencing intense dry winds and extreme daytime heat, forcing people to remain indoors during peak afternoon hours and reducing outdoor activity significantly.

Health officials have advised people to stay hydrated, avoid direct sunlight between noon and late afternoon, and take special care of children, the elderly and those with existing medical conditions. Doctors have also warned of an increase in heat-related illnesses such as dehydration and heat exhaustion if precautions are not followed.

The National Capital Delhi continues to reel under an intense heatwave, with temperatures hovering around 44 degrees Celsius across most parts of the National Capital Region today. More from our Correspondent-

**SHUKLA MP-II**
**25.05.2026**

**IPL CRICKET**

In IPL Cricket, Delhi Capitals defeated Kolkata Knight Riders (KKR) by 40 runs at Eden Gardens in Kolkata last night. Delhi Capitals set a target of 204 runs for Kolkata Knight Riders (KKR). In reply, KKR scored only 163 runs in 18.4 overs.

Put into bat, Delhi Capitals posted 203 runs for the loss of 5 wickets in stipulated 20 overs. Earlier Kolkata Knight Riders won the toss and opted to bowl. Kuldeep Yadav was declared Player of the Match.

Earlier in the day, in another fixture, Rajasthan Royals defeated Host Mumbai Indians by 30 runs at Wankhede stadium. Put into bat, Rajasthan Royals posted 205 runs for the loss of eight wickets in stipulated 20 overs. In reply, chasing a target of 206 runs, Mumbai Indians managed to score 175 runs for the loss of nine wickets in their allotted 20 overs.

**CB/SJA/NET/0405**

**SHUKLA MP-I 25.05.2026**

**FALTA RESULT**

In West Bengal, BJP candidate Debangshu Panda has won the Falta assembly seat by a margin of 1.09 lakh votes. Mr Panda defeated his nearest rival and CPI(M)'s candidate Sambhu Nath Kurmi who secured with 40 thousand 645 votes. Congress candidate Abdur Razzak Molla stood third with 10,084 votes. With this victory, BJP has breached the stronghold of Trinamool Congress, whose nominee Jahangir Khan slipped to fourth position. The repoll in Falta was held in all 285 booths on May 21 under a security blanket of around 35 companies of central forces. Election Commission had ordered repoll in Falta after complaints surfaced about use of perfume-like substances, ink marks and adhesive tapes on EVMs at multiple booths. Subsequent scrutiny also revealed attempts to tamper with web-camera footage from polling stations.

**PTI/IANS/CB/043**

**SHUKLA MP-I 25.05.2026**

**PM - FALTA**

Prime Minister Narendra Modi has congratulated BJP candidate

Debangshu Panda for winning the Falta assembly repoll with a record margin. In a social media post, the Prime Minister said that the victory indicates the unwavering faith of the people of West Bengal towards the BJP. He said that the people are witnessing the exceptional work of the West Bengal Government across sectors and have therefore decided to further bless the party. Mr Modi also complimented BJP workers across West Bengal for their outstanding work. He expressed hope that all will continue working for the progress of West Bengal in the times to come.

**CB/AKSHIT/NITIKA/0440**